
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

5
జనగామ
సోమవారం 7 జూలై 2025

ఘనా, నీలపతాకాగా..


ఘనా , నీలపతాకా క్రమంలో భద్రకాళి దేవి

- భక్తులకు దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు
- పదకొండో రోజుకు చేరిన శాకంబరీ వేడుకలు


వరంగల్ కల్చరల్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో శాకంబరీ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం 11వ రోజు ఉత్సవాల్లో భాగంగా ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం కార్యక్రమాన్ని పూర్తి చేసిన అర్చకులు కాళీ క్రమాన్ని అనుసరించి ఉత్సవమూర్తిని ఘనా రూపంలో.. శోడషీ క్రమాన్ని అనుసరించి అమ్మవారిని నీలపతాకా రూపంలో అలంకరించి భక్తుల దర్శనానికి ఏర్పాటు చేశారు. ఘనా మాతను ఆరాధిస్తే మేఘాలను రంజింప చేసి వర్షాలు కురిపిస్తారని, నీల పతాకా అమ్మవారిని పూజిస్తే అసుర శక్తులను ధ్వంసం చేసి అతి వృష్టి, అనావృష్టి లేకుండా లేకుండా చేస్తారని అర్చకుడు భద్రకాళి శేషు తెలిపారు. కాగా, ఆదివారం సెలవుతో పాటు తొలి ఏకాదశి పర్వదినం కావడంతో వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వీఐపీల తాకిడి పెరిగింది. డోనర్స్, సేవాకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఈవో శేషుభారతి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పండుగకు కాకతీయ విశ్వవిద్యాలయం ముస్తాబైంది. 23వ స్నాతకోత్సవానికి వర్సిటీలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం ప్రారంభమయ్యే కాన్వకేషన్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరై పట్టాలు, బంగారు పతకాలు అందజేయనున్నారు. ఆయనతోపాటు ముఖ్య అతిథిగా సీఎస్ఐఆర్ - ఐఐసీటీ డైరెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారు. కాగా, కేయూలోని 8 విభాగాల్లో 2020 నుంచి 2025 జూలై అఖరు వరకు డాక్టరేట్ సాధించిన 387 మందికి డాక్టరేట్‌లు అందిస్తారు. అలాగే 2015-16 నుంచి 2020-21 ఆరేళ్లకాలంలో 373 మందికి 564 బంగారు పతకాలను అందచేస్తారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో క్యాంపస్‌లో భారీ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు.

- ఆంధ్రజ్యోతి, కేయూ క్యాంపస్



కేయూ ఆడిటోరియం స్టేజ్‌పై ఏర్పాట్లను చూస్తున్న అధికారులు



సర్వాంగ సుందరంగా అలంకరించిన కేయూ ఆడిటోరియం

పట్టాభిషేకానికి సిద్ధం

- నేడు కేయూ 23వ స్నాతకోత్సవం
- హాజరుకానున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ముస్తాబైన క్యాంపస్ ఆడిటోరియం
- భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిన అధికారులు
- పకడ్బందీగా పోలీసుల బందోబస్తు

7

ఇంకుడుగుంత కాసుల చింత


జనగామ కలెక్టరేట్‌లో ఇంకుడు గుంత తవ్వుతున్న కూలీలు(ఫైల్)

జనగామ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూగర్భ జలాలు పెంచాలన్న లక్ష్యంతో చేపట్టిన 'మన జిల్లా- మన నీరు' కార్యక్రమంపై విముఖత వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమం కింద ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని అధికారులు భావిస్తుండగా, ప్రజలు, అధికారులే సొంతంగా డబ్బులు పెట్టి ఇంకుడుగుంత తవ్వించాలన్న నిబంధనతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లాలో విరివిగా ఇంకుడు గుంతలను తవ్వించడం ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు 'మన జిల్లా- మన నీరు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటగా మండలస్థాయి కార్యాలయాల్లో నిర్మాణం చేపట్టగా ఆ తర్వాత గ్రామస్థాయికీ కార్యక్రమాన్ని తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ భవనాలైన గ్రామ పంచాయతీ కార్యాలయం, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాళ్లు, ఆరోగ్య ఉప కేంద్రాలు తదితర భవనాలతో పాటు ప్రజల ఇళ్లలో కూడా ఇంకుడు గుంతలను తవ్వించాలని నిర్ణయానికి వచ్చారు. జిల్లావ్యాప్తంగా సుమారు 5 వేల ఇంకుడుగుంతలను తవ్వించాలని అధికారులు భావిస్తున్నారు.

సొంత ఖర్చులతోనే నిర్మాణం

సొంత ఖర్చులతోనే ఇంకుడుగుంతను నిర్మించుకోవాలన్న నిబంధన ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. గతంలో ఉపాధి హామీ పథకం కింద ఇంకుడు గుంతలను ప్రజలు నిర్మించుకోగా వారిలో చాలా మంది ఆ బిల్లులు రాలేదు. ఈ క్రమంలో తాజాగా సొంతంగా నిర్మాణం చేయడంతో ప్రజలు ముందుకు రాని పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఈ ఇంకుడు గుంతలను నిర్మించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆయా కార్యాలయాల్లో నిర్మాణాలకు సంబంధిత శాఖలే ఖర్చు పెట్టాలని సూచించారు. దీంతో కింది స్థాయి ఉద్యోగులపై ఈ భారం పడుతోంది. గ్రామస్థాయిలో ఉండే ప్రభుత్వ భవనాల్లో నిర్మాణాల బాధ్యతను కొన్ని చోట్ల కార్యదర్శులకే అప్పగిస్తున్నారు. దీనితో పాటు ఒక్కో గ్రామ పంచాయతీకి 25 చొప్పున టార్గెట్ ఇచ్చారు. ఈ టార్గెట్ చేరుకునే క్రమంలో కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతోంది.

ప్రజల వద్దకు వెళితే ఆసక్తి చూపడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. ఇప్పటికే సొంతంగా ఖర్చు పెట్టి పంచాయతీకి సంబంధించిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో తీవ్ర వ్యతిరేకతతో ఉన్న కార్యదర్శులకు తాజా ఆదేశాలు మరింత చికాకును తెప్పిస్తున్నాయి.

సామాజిక బాధ్యతగా భావించాలి

జిల్లాలో భూగర్భజలాలను పెంచాలన్న లక్ష్యంతో మన జిల్లా- మన నీరు కార్యక్రమాన్ని చేపట్టాం. మొదటగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడుగుంతలను తవ్వాలని సూచించాం. ఆ తర్వాత ఆసక్తి ఉన్న ప్రజలను కూడా ఇందులో భాగస్వాములను చేస్తాం. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో తక్కువ ఖర్చుతో త్వరగా పూర్తయ్యేలా ఇంకుడుగుంతల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాం. స్థానికంగా అందుబాటులో ఉండే మెటీరియల్‌తోనే ఈ నిర్మాణం చేపడితే పెద్దగా ఖర్చు ఉండదని భావిస్తున్నాం. ఆసక్తి ఉన్న ప్రజలు ముందుకు వచ్చి నిర్మాణాలు చేసుకోవాలని చెబుతున్నాం. ఉపాధి హామీ కింద ఈ ఏడాదికి 700 వరకు ఇంకుడుగుంతలు మంజూరు అయ్యాయి. ఈజీఎస్ ద్వారా కూడా నిర్మాణం చేసుకోవచ్చు.

- షేక్ రిజ్వాన్‌బాషా, కలెక్టర్

- సొంత ఖర్చుతో నిర్మాణంపై ప్రజల విముఖత
- పంచాయతీ కార్యదర్శులపై నిర్మాణ భారం
- ఉద్దేశం మంచిదే అయినా నిధుల తంటాలు..
- గత బిల్లులు పెండింగ్‌తో ప్రజలు వెనుకడుగు



ఇంకుడుగుంతలపై అనాసక్తి

ఉద్దేశం మంచిదే అయినా...

తక్కువ ఖర్చుతో ఇంకుడుగుంతల నిర్మాణాలు చేయాలని అధికారులు నిర్ణయించారు. మీటరు లోతు, మీటరు వెడల్పుతో దీనిని నిర్మించాల్సి ఉంటుంది. ఇందులో అడుగుభాగంలో 0.40 మీటర్ల మేర 60ఎంఎం కంకర, 0.30 మీటర్ల మేర 40 ఎంఎం కంకర, 0.30 మీటర్ల మేర 20 ఎంఎం కంకర వేయాల్సి ఉంటుంది. దీనికి రూ.1,750 ఖర్చు అవుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు అంచనా వేశారు. ఇందుకు సంబంధించిన ఫ్లెక్సీలు తయారు చేయించి ప్రచారం కూడా కల్పిస్తున్నారు. ఇంకుడుగుంతలను నిర్మించి వర్షపు నీటిని ఒడిసి పట్టాలన్న ఆలోచన సరైనదే అయినప్పటికీ సొంతంగా ఖర్చు చేయాలన్న నిబంధనపై ప్రజలు, కార్యదర్శులు, కింది స్థాయి ఉద్యోగులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. వివిధ సైజుల్లో కంకర కావాలంటే ఒకేసారి ట్రాక్టర్ ట్రిప్పు తెచ్చుకోవాల్సి ఉంటుంది. తక్కువ మొత్తంలో కంకర సేకరణ ఇబ్బందిగా మారనుంది.

దీనితో పాటు నిర్మాణానికి అధికారులు అంచనా వేసిన దాని కంటే ఎక్కువగా అవుతుందని పలువురు కార్యదర్శులు చెబుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాగోలా నిర్మాణాలు చేసినా, ప్రజలను అవగాహన పరిచి సొంత ఖర్చులతో నిర్మాణాలు చేయించడం ఇబ్బందితో కూడుకున్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉపాధి హామీ కింద గానీ, కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా గానీ ఈ కార్యక్రమాన్ని చేపడితే ప్రజలు మరింతగా ముందుకొచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) మెస్సర్స్ షణ్ముఖ ట్రేడర్స్, షట్టర్ నం.55, న్యూ గ్రెయిన్ మార్కెట్, ఎనుమాముల, మార్కెట్ యార్డ్, వరంగల్ - 506002, నం.2) శ్రీ కె. పురుషోత్తం తండ్రి శ్రీ కె. మల్లేశం, ఇంటి నం. 16-10-1222, శివనగర్, వరంగల్ - 506002, నం.3) శ్రీమతి కూచికల పుష్పలీల, భర్త కె. పురుషోత్తం, ఇంటి నం. 16-10-1222, శివనగర్, వరంగల్ - 506002 ల నుండి 26.05.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 25.05.2025 నాటికి రూ.62,93,531/- (రూపాయలు అరవై రెండు లక్షల తొంభై మూడు వేల ఐదు వందల ముప్పై ఒకటి మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక : 1) సాలీనా 11% ROI వంతున రూ.20,00,000/- మొత్తం సదుపాయం కొరకు హామీదారులుగా ఉన్న మీలోని నం.లు 2 మరియు 3 మరియు సహ-బాధ్యతాదారులుగా ఉన్న మీలోని నం.లు 2 మరియు 3 కొరకు మీలోని నం.2 అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయం (OTHER HOUSING LOAN - 25L:501312030006477) తేది 06.02.2016 కూడా మా 170- వరంగల్ శాఖ పొడిగించిందని గమనించగలరు. 16.02.2016న ఎన్‌పిఏగా అది వర్గీకరించబడింది. వసూలు తేదీ వరకు 25.05.2025 నాటికి మిగులు బకాయి రూ.26,40,348/-(రూపాయలు ఇరవై ఆరు లక్షల నలభై వేల మూడు వందల నలభై ఎనిమిది మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు 26.05.2025 నుండి చార్జ్ చేయబడు నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ బకాయిగా ఉంది.
2) సాలీనా 12.25% ROI వంతున రూ.2,64,000/- మొత్తం సదుపాయం కొరకు హామీదారులుగా ఉన్న మీలోని నం.లు 2 మరియు సహ-బాధ్యతాదారులుగా ఉన్న మీలోని నం.లు 2 మరియు 3 కొరకు యజమానిగా ఉన్న మీలోని నం.2 ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్న మీలోని నం.1 అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయం (FITL - ADHOC: 501912090017452) తేది 10.09.2020 కూడా మా 170- వరంగల్ శాఖ పొడిగించిందని గమనించగలరు. 05.04.2021న ఎన్‌పిఏగా అది వర్గీకరించబడింది. వసూలు తేదీ వరకు 25.05.2025 నాటికి మిగులు బకాయి రూ.4,79,428/-(రూపాయలు నాలుగు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు 26.05.2025 నుండి చార్జ్ చేయబడు నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ బకాయిగా ఉంది.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి
(శ్రీ కె. పురుషోత్తం, తండ్రి కె. మల్లేశంకు చెందిన ఆస్తి)
వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలలోని 195.50 చ.గజాలు లేదా 163.40 చ.మీటర్ల విస్తీర్ణం, వరంగల్, శివనగర్ వద్ద గల మున్సిపల్ నం. 16-10-1222 గల పెంకుటిల్లు ఆస్తి యావత్తు. దిగువ సరిహద్దులతో: తూర్పు: ఎం. ఉపేందర్ ఇల్లు, పశ్చిమం: 30 అ. వెడల్పు సిసి రోడ్, ఉత్తరం: 20 అ. వెడల్పు సిసి రోడ్, దక్షిణం: బి. చంద్రయ్య ఇల్లు.

రిజర్వు ధర : రూ. 50,00,000/-
(రూపాయలు యాభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు :

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
25-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం. 9-10-2, జె.పి.ఎన్. రోడ్, వరంగల్, తెలంగాణ - 506002. టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227.

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం. 9-10-2, జె.పి.ఎన్. రోడ్, వరంగల్, తెలంగాణ - 506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
ప్రదేశం : కుంబకోణం, తేది : 05.07.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com


జనగామలోని బాణాపురంలో స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

8

ఘనంగా తొలి ఏకాదశి

- ప్రత్యేక పూజలు
- కిటకిటలాడిన ఆలయాలు


బచ్చన్నపేట మండలం పీఎస్ఆర్‌నగర్ వద్ద పీరీల ఊరేగింపు

మొహర్రం సందడి

- భక్తితో పీరీల ఊరేగింపు
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు

8

కూనూరు పాఠశాలకు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ ప్రశంస

జఫర్‌గడ్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని జఫర్‌గడ్ మండలం కూనూరు జడ్పీ హైస్కూల్‌లో స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించినందులకు ఆదివారం తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ గోల్డెన్ జూబ్లీ వేడుకల ప్రతినిధులు, హెచ్‌ఎంను ప్రశంసిస్తూ మెమెంటోలను అందించారు. కూనూరు హైస్కూల్‌లో 1974 నుంచి 2024 వరకు (50 సంవత్సరాలు) టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులంతా సంఘటితమై కమిటీలను ఏర్పాటు చేసుకుని 2024, డిసెంబరు 21, 22వ తేదీల్లో నాలుగు వేల మంది పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామస్తుల సహకారంతో స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల నిర్వహణ, కార్యక్రమాలపై తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ప్రచురించారు. ఆదివారం హన్మకొండలో తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ నిర్వాహకులు ప్రత్యేక అభినందన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సంస్థ చైర్మన్ చింతపట్ల వెంకటాచారి, చీఫ్ కో-ఆర్డినేటర్ టి.వి.అశోక్‌కుమార్‌తో పాటు ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఎన్నడూ లేని విధంగా వేలాది మందిచే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని గోల్డెన్ జూబ్లీ వేడుకల పేరుతో అందరికీ భోజన వసతి సౌకర్యాలతో గొప్పగా నిర్వహించారని అభినందిస్తూ వేడుకల నిర్వాహక కమిటీ చైర్మన్ అశోక్‌తో పాటు 50మంది ప్రతినిధులకు, కూనూరు హైస్కూల్ హెచ్‌ఎం ఎండి.పర్వేజ్‌కు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్సీ తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ ప్రతినిధులు అందజేశారు.



మెమెంటోలను అందుకుంటున్న హెచ్‌ఎం, నిర్వాహక ప్రతినిధులు

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) M/s. లక్ష్మీ వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్, గొర్రెకుంట గ్రామం, గీసుకొండ మండలం, వరంగల్ మరియు M/s. లక్ష్మీ వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్, నం. 46/3/15/1, మెయిన్ రోడ్, బాలాజీ నగర్ మెయిన్ రోడ్, ఎనుమాముల, వరంగల్ - 506 006, నం.2) శ్రీ పత్రి కిషోర్ కుమార్ తండ్రి పత్రి చిన్న కొమ్మలు, ఇం.నం. 46-3-4, బాలాజీ నగర్, ఎనుమాముల, న్యూ గ్రెయిన్ మార్కెట్ రోడ్, వరంగల్ మరియు శ్రీ పత్రి కిషోర్ కుమార్ తండ్రి పత్రి చిన్న కొమ్మలు, నం. 46/3/15/1, మెయిన్ రోడ్, బాలాజీ నగర్ మెయిన్ రోడ్, ఎనుమాముల, వరంగల్ - 506 006, నం.3) శ్రీమతి పత్రి రమాదేవి, భర్త పత్రి కిషోర్ కుమార్, ఇం.నం. 46-3-4, బాలాజీ నగర్, ఎనుమాముల, న్యూ గ్రెయిన్ మార్కెట్ రోడ్, వరంగల్, నం.4) M/s. శివశక్తి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు 1) శ్రీమతి పి. లక్ష్మి మరియు 2) శ్రీ పి. చిన్న కొమ్మలు, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, వరంగల్, నం. 5) శ్రీమతి పి. లక్ష్మి భర్త పి.చిన్న కొమ్మలు, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, వరంగల్, నం.6) శ్రీ పి.చిన్న కొమ్మలు, తండ్రి నరసయ్య, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, వరంగల్ మరియు శ్రీ పి. చిన్న కొమ్మలు తండ్రి నరసయ్య, ఇం.నం. 3-15/1, ఎనుమాముల, బాలాజీ నగర్, వరంగల్-506006, నం.7) M/s. S.S. కాటన్ ఇండస్ట్రీస్, ఇం.నం. 46-03-15/2, బాలాజీ నగర్, ఎనుమాముల, వరంగల్-506006 నుండి 30.05.2025 నాటికి రూ.11,65,19,306/-(రూపాయలు పదకొండు కోట్ల అరవై ఐదు లక్షల పంతొమ్మిది వేల మూడు వందల ఆరు మాత్రమే) మరియు బ్యాంక్‌చే 31.05.2025 నుండి మరియు చార్జి చేయబడే వడ్డీలతో కలుపుకొని ఇతర ఖర్చులు, ఏదేని ఇతర బకాయిలు కలుపుకొని రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ కు తనఖా పెట్టబడిన ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు
షెడ్యూలు-A : (శ్రీ పత్రి కిషోర్ కుమార్ తండ్రి పత్రి చిన్న కొమ్మలుకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (ఫోర్ట్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్‌లోని వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధులలోని,వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం,గొర్రెకుంట గ్రామం వద్ద గల మొత్తం ఎ.0.18 గుంటలు, సర్వే నం.192/B3 లో ఎ.0.08 గుంటలు మరియు సర్వే నం.192/B1/2 లో ఎ.0.04 గుంటలు, సర్వే నం.193/K లో ఎ.0.03 గుంటలు, సర్వే నం.193/J లో ఎ.0.03 గుంటల విస్తీర్ణం కలిగిన భూముల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: బి.కొమురయ్య వ్యవసాయ భూమి, పశ్చిమం: రామ్‌రెడ్డి మరియు ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: పి.నరసింహా స్వామి వ్యవసాయ భూమి, దక్షిణం: బి.మీనయ్య వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 1,20,00,000/-
(రూపాయలు ఒక కోటి ఇరవై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-B: (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (ఫోర్ట్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్‌లోని వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధులలోని,వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం,గొర్రెకుంట గ్రామం వద్ద గల మొత్తం ఎ.1.18 గుంటలు, సర్వే నం.192/B3 లో ఎ.0.10 గుంటలు మరియు సర్వే నం.192/B1/2 లో ఎ.0.05 గుంటలు, సర్వే నం.193/K లో ఎ.0.21 గుంటలు, సర్వే నం.193/J లో ఎ.0.22 గుంటల విస్తీర్ణం కలిగిన భూముల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: అల్లం కొర్నెల్ రెడ్డి వ్యవసాయ భూమి, పశ్చిమం:శివ శక్తి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ వ్యవసాయ భూమి, ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: పత్రి పెద్ద కొమ్మలు వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 1,65,00,000/-
(రూపాయలు ఒక కోటి అరవై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-D : (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ (రూరల్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్‌లో వరంగల్ మహా నగర పాలక సంస్థ, వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, ఎనుమాముల గ్రామపంచాయతీ బోర్డులోని ఎనుమాముల గ్రామం వద్ద గల సర్వే నం.120/A మొత్తంలోని 1,007 చ.గజాలు లేదా 841.85 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్. సరిహద్దులు: తూర్పు: 40 అ.ల రోడ్, పశ్చిమం: 40 అ.ల రోడ్, ఉత్తరం: పి.రాజమౌళి భూమి, దక్షిణం: బి.లింగమూర్తి భూమి.

రిజర్వు ధర: రూ. 60,00,000/-
(రూపాయలు అరవై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-G: (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (రూరల్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్ పురపాలక సంస్థ పరిధులలోని, వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, ఎనుమాముల గ్రామం వద్ద గల సర్వే నం.138/సి లోని 257.57 చ.గజాలు లేదా 215.35 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్ నం.17. సరిహద్దులు: తూర్పు: ఎం.మల్లయ్య ఖాళీ స్థలం, పశ్చిమం: జి.సత్యనారాయణ ఖాళీ స్థలం, ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: జి.రామస్వామి ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 33,00,000/-
(రూపాయలు ముప్పై మూడు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-I (శ్రీ పి.చిన్న కొమ్మలు తండ్రి నరసయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (రూరల్) మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, ఎనుమాముల గ్రామం వద్ద గల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు,546 చ.అ.లు (ఒక్కోటి) ప్లింత్ ఏరియాతో 100.50 చ.గజాలు లేదా 84.02 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన G.P.H నం.3-79 (పాత), 3-15 (నూతన)కి అనుగుణంగా నూతన జి.పి. నం.3-15/1 కలిగిన ఆర్‌సిసి భవనం. సరిహద్దులు:తూర్పు: ఎ.బాబూరావు ఇం.నం.3-16, పశ్చిమం: పి.పెద్ద కొమ్మలు ఇం.నం.3-15 భాగం, ఉత్తరం: 15 అ.ల వెడల్పు రోడ్,దక్షిణం: మొగిలిచర్ల రోడ్.

రిజర్వు ధర: రూ. 45,00,000/-
(రూపాయలు నలభై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-K: (M/s. శివ శక్తి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఆస్తి)
వరంగల్ సబ్ రిజిస్ట్రార్ (ఫోర్ట్) మరియు వరంగల్ జిల్లా రిజిస్ట్రేషన్ మరియు వరంగల్ మహానగర పురపాలక సంస్థ, వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, గొర్రెకుంటగ్రామం వద్ద గల మొత్తం ఎ.1.15 గుంటలు సర్వే నం.192/B3 లో ఎ.0.17 గుంటలు మరియు సర్వే నం.192/B1/2 లో ఎ.0.10 గుంటలు, సర్వే నం.193/K లో ఎ.0.14 గుంటలు, సర్వే నంబర్లు 193/J లోని ఎ.0.14 గుంటలు విస్తీర్ణం కలిగిన భూములు ఆస్తి యావత్తు. సరిహద్దులు : తూర్పు: పత్రి చిన్న కొమ్మలు వ్యవసాయ భూమి, పశ్చిమం: రామ్ రెడ్డి మరియు ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: 30 అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: శివజ్యోతి కాటన్ ఇండస్ట్రీస్ వ్యవసాయ భూమి.

రిజర్వు ధర: రూ. 2,00,00,000/-
(రూపాయలు రెండు కోట్లు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
28-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్ - 506002. టెలిఫోన్‌నం.0870-2421124, సెల్ నం.9347205227

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్ - 506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్‌నం.0870-2421124, సెల్ నం.9347205227 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా","అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
ప్రదేశం : కుంబకోణం, తేది : 05.07.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



రంగాపురం సమీపంలో వందే భారత్ రైలు ఢీకొనడంతో మృతి చెందిన ఎద్దు, దెబ్బతిన్న రైలు ఇంజన్ ముందు భాగం

ఎద్దును ఢీకొన్న 'వందే భారత్' ఎక్స్‌ప్రెస్

- ముందు భాగం దెబ్బతినడంతో కొద్దిసేపు నిలిచిన రైలు
- రంగాపురం రైల్వేగేటు వద్ద ఘటన

కేసముద్రం, జూలై 6 (ఆంధ్రజ్యోతి):మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతంలోని రంగాపురం రైల్వేగేటు సమీపంలో అప్ లైనులో 428/11 కిలోమీటరు వద్ద ఆదివారం మధ్యాహ్నం విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎద్దు అడ్డుగా రావడంతో ఢీకొట్టింది. ఎద్దు ట్రాక్‌పక్కకు ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైలు ఇంజన్ ముందు భాగంలోని ఫైబర్ షీట్ పగిలిపోయింది. విరిగిన ఆ భాగాన్ని ట్రాక్ పైనుంచి తొలగించారు. దీంతో రైలును కొన్ని నిమిషాలపాటు నిలిపివేసిన అనంతరం యథావిధిగా సికింద్రాబాద్ వైపునకు ముందుకు కదిలింది.

సమ్మెను జయప్రదం చేయాలి

- ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య



సమావేశంలో మాట్లాడుతున్న నర్సయ్య

గూడూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈనెల 9న జరిగే అఖిల భారత కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలని అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం(ఏఐసీటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య పిలుపునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలకేంద్రంలో ఎంసీపీఐ, అనుబంధ సంఘాల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం రైతుల పంటలకు మద్దతు ధర చెల్లింపు చట్టం చేయాలన్నారు. రైతులు, కౌలు రైతులకు రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కూలీ పెంచాలని, 200 పనిదినాలు కల్పించాలన్నారు. సమావేశంలో నాయకులు ఎం.మొగిలి, ప్రియాంక, జాటోత్ మొగిలి, అర్కల స్వామి, లాలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

- కుమారుడి కర్మలు ముగిసిన రెండో రోజే తల్లి మృతి



లక్ష్మి (ఫైల్)

కురవి, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రం శివారు మూడుగుడిసెల తండా వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజోలు గ్రామానికి చెందిన వీరోజు లక్ష్మి(75) మృతి చెందారు. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాలప్రకారం.. వీరోజు లక్ష్మి తన కోడలు మాధవితో కలిసి ఆటోలో రాజోలుకు వెళ్తుంది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ ముందు ఉన్న పాల వ్యాన్‌ను వేగంగా దాటించబోయి అదుపుతప్పి ఆటో కిందపడింది. ఆటోలో ఉన్న వీరోజు లక్ష్మికి తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరుకుంది. ఆమెను మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కోడలు మాధవికి సైతం గాయాలయ్యాయి. కాగా, లక్ష్మి కుమారుడు సురేందర్ 10 రోజుల క్రితమే మృతి చెందగా, కురవిలోని బంధువుల ఇంటికి నిద్రకు వచ్చి ఇంటికి ఆటోలో తిరిగి వెళ్తున్న క్రమంలో లక్ష్మి మృతి చెందడంతో కుటుంబంలో విషాదం అలుముకుంది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.



WANTED

★ Wanted English & Telugu Lady DTP Operator Cum Admin. Salary 15,000/- New Rising Sun High School, Kothawada, Warangal. Cell.No : 8333996260

AJW-17758

WANTED

★ Hema Motors Needs sales Executive : Any Degree, Experienced or freshers Also (Two Wheeler must). Workshop- Washing Guy, Quali : 10th. Walk in Interview with Resume on 7th & 8th july 2025 between 11 am to 6 pm.Cont : Hema Motors Pvt Ltd, Hyderabad Road Jangaon. Cell : 9154921941, Email id : pruthvipandae@gmail.com

AJW-415

WANTED

★ మహబూబాబాద్ హేమ హుండాయ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (2 వీలర్ కలిగి ఉండాలి) ఏదైన డిగ్రీ పూర్తి వివరాలకు బయోడెటతో 7th & 8th july 2025 నాడు ఉదయం 11 గం॥ నుండి సా॥ 4 గం॥ వరకు సం॥ప్ర॥ హేమ హుండాయ్, ఇల్లందు బైపాస్ రోడ్డు, సోనాలిక ట్రాక్టర్ షోరూం ఎదురుగా, మహబూబాబాద్. Cell : 9154921941, Email id : pruthvipandae@gmail.com

AJW-415

WANTED

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్ అర్జెంటుగ కావలెను. జీతం : 8,000 నుండి 10,000. సం॥ప్ర॥ 9000463426

AJW-243213

సెక్యూరిటి గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 నుండి 14,000. సం॥ప్ర॥ 9666336163

AJW-243214

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, దుష్ప్రవర్తిక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

FLATS FOR SALE

★ 1 BHK, 2 BHK & 3 BHK Flats with all facilities are for Sale @ 941 Sqft to 1914 Sqft with Reasonable prices at Vikas Nagar and Basit Nagar. Cell.No : 8897221187, 91775923357

AJW-243331

హోమ్ కేర్ సర్వీస్

★ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్/హోమ్‌కేర్ సర్వీస్ 24గం॥, 12గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే అనుభవం గల పర్సన్ని స్త్రీ/పురుషులను పంపించగలము. సం॥ప్ర॥ 8186926067, 8977263124.

AJW-6636

ఉచిత అడ్మిషన్లు

★ ల్యాబ్, ఎక్స్‌రే, అనస్తీయ టెక్నిషియన్ ఆపరేషన్ థియేటర్ టెక్నిషియన్, మేల్ నర్సింగ్ చదువు మరియు ప్రాక్టికల్ ఉద్యోగం. సం॥ప్ర॥ 9177631014

AJW-243215

WATER PROOFING

★ బిల్డింగ్ లీకేజెస్, రూఫ్/స్లాబ్ లీకేజెస్, సైడ్ వాల్స్ (నిమ్ము), వాటర్ ట్యాంక్స్ మొదలగునవి వాటర్ ప్రూఫింగ్ రసాయనాల ద్వారా నివారింపబడును. 10 సం॥ గ్యారెంటీ. సం॥ప్ర॥ 7386961381

AJW-243330

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677

వరంగల్
9985406150
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9985418040

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

జోరుగా ఇసుక అక్రమ రవాణా

- అనుమతి ఉన్నా.. దళారుల అడ్డుకట్ట
- ఇసుక కోసం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇబ్బందులు



అనుమతులు లేకుండా పోలేపల్లి నుంచి వెళ్తున్న ట్రాక్టర్

తొర్రూరు రూరల్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఇసుక అక్రమ రవాణా రాత్రింబవళ్లు జోరుగా కొనసాగుతోంది. దీనికి తోడు పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ చేయడంతో దళారుల ఇసుక రవాణా మూడు పువ్వులు.. ఆరు కాయలు అనే చందంగా కొనసాగుతోంది. తొర్రూరు మండలంలో ఖానాపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి 69 ఇళ్లు మంజూరీ చేసి ప్రొసీడింగ్‌లు జారీ చేశారు. మండల వ్యాప్తంగా 462 ఇళ్లకు మంజూరు రాగా, 370 ఇళ్లు ముగ్గులు పోసి 50 ఇళ్ల వరకు బేసిమెంట్ వరకు నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమయ్యే ఇసుక అనుమతులను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది. అధికారులు చెప్పిన నిబంధనల ప్రకారం లబ్ధిదారులు తమకు అనుకూలమైన ట్రాక్టర్ల నెంబర్లు ఇచ్చి ఇసుక టోకెన్లు తీసుకుంటున్నారు. అయితే మండలంలో ఉన్న ఆకేరు, పాలేరు వాగుల్లోకి టోకెన్లు తీసుకున్న ట్రాక్టర్లు వెళ్తే అక్కడ ఇసుక రవాణా చేస్తున్న దళారులు అడ్డుకోవడంతో వెనుదిరిగి వస్తున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో లబ్ధిదారులు దళారుల వద్ద నుంచే ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా భావించిన దళారులు ఒక ట్రిప్ ఇసుకను రూ.4వేల నుంచి రూ.6వేల వరకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షలు ఇసుక, ఇల్లు నిర్మించే మేస్త్రీలకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో పాటు ఇనుము, సిమెంట్ ధరలు పెరగడంతో లబ్ధిదారులు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది.

అనుమతి ఉన్నా.. దళారుల అడ్డుకట్ట

ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఎలాంటి డీడీలు లేకుండా ఉచితంగా ఇసుక కూపన్లు అందజేస్తుంది. మండలంలోని జమస్థాన్‌పురం, గుర్తూర్, మడిపల్లి, ఎస్వీకే తండా నుంచి ఆకేరు వాగు, కర్కాల, చీకటాయపాలెం గ్రామాల నుంచి పాలేరు వాగు ప్రవహిస్తుండటంతో ఆయా ప్రాంతాల నుంచి రెవెన్యూ అధికారులు ఇసుకకు అనుమతులు ఇస్తున్నారు. ఇప్పటి వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించే ఇళ్లకు అవసరమయ్యే ఇసుక కోసం 50 మంది లబ్ధిదారులకు రెవెన్యూ శాఖ అధికారులు కూపన్లు జారీ చేశారు. ఆ కూపన్లతో లబ్ధిదారులు ఇసుక రవాణాకు ట్రాక్టర్లను తీసుకెళ్తే అక్కడ ఇసుక దందా చేస్తున్న దళారులు మా పట్టా భూములు, మేము చేసుకున్న దారికి మీరు ఎలా వస్తారు.. అంటూ అడ్డుకుంటున్నారు. అంతేకాకుండా మా పట్టా భూముల్లో నుంచి వెళ్తున్న దారి కాబట్టి మాకే ఇసుక కూపన్లు ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. మమ్ముల్ని కాదని ఎవరు ఇసుక రవాణా చేయడానికి వచ్చినా కూలీలు వెళ్లకుండా, ట్రాక్టర్లను అడ్డుకుంటామని అధికారులకు చెప్పినట్లు సమాచారం. దీంతో గత మూడు రోజుల నుంచి ఇసుక రవాణాకు రెవెన్యూ అధికారులు కూపన్లు నిలిపివేసినట్లు వెల్లడించారు. ఇసుక అనుమతికి కూపన్లు ఇవ్వకున్నా ఇష్టారాజ్యంగా అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు పట్టించుకోక పోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ శివారు ఆకేరు వాగులో నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు

ఇసుక అనుమతి కూపన్లు నిలిపివేశాం

నర్సయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్ తొర్రూరు



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుకకోసం తమ ట్రాక్టర్ నెంబర్లతో వస్తే ఇప్పటి వరకు 50 వరకు కూపన్లు జారీ చేశాం. దీంతో ఆకేరు, పాలేరు వాగుల శివారులోని రైతులు ఇసుక రవాణా చేస్తున్న వారిని పట్టా భూములు అంటూ అడ్డుకున్నట్లు తమ దృష్టికి వచ్చింది. దీంతో ఇచ్చిన కూపన్ల గడువు ముగుస్తుండటంతో ఇవ్వడం నిలిపివేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

వెలమలు సంఘటితం కావాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

ములుగు టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : వెలమ కులస్థులు సంఘటితం కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నడిపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ములుగు జిల్లాకేంద్రంలోని లీలా గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాజిక వర్గంలో వెనుకబడిన వెలమ కులస్థులను ఆదుకునేందుకు సంఘం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ కలిగిన పేద, తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు వృద్ధులకు ఉచిత వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు జలగం మోహన్‌రావు, కన్వీనర్ వేల్పూరి సత్యనారాయణ రావు, ఉమ్మడి జిల్లా సంక్షేమ సంఘం ఈసీ సభ్యులు లింగంపల్లి పాపారావు, ప్రభాకర్‌రావు, శ్రీధర్‌రావు, గోపాల్‌రావు, అమృతరావు, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

15, 17న విద్యుత్ సమస్యలపై లోకల్ కోర్టులు

రాంనగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 15, 17 తేదీల్లో భూపాలపల్లి, జనగామ సర్కిళ్లలో సీజీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలోలోకల్‌కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సీజీఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ ఎన్.వి.వేణుగోపాల్ చారి తెలిపారు. 15న భూపాలపల్లి సర్కిల్‌లోని కాటారం సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న పలిమెల సబ్‌స్టేషన్‌లో, 17న జనగామ సబ్‌డివిజన్‌లోని బచ్చన్నపేట సబ్‌స్టేషన్ ఆవరణంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు లోకల్ కోర్టులు నిర్వహిస్తామన్నారు. విద్యుత్ సమస్యలున్న వినియోగదారులు లోకల్ కోర్టులో ఫిర్యాదు చేసి సమస్య పరిష్కరించుకోవచ్చని వేణుగోపాల్ చారి తెలిపారు.



బొగత జలపాతం వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు

జలపాతం వద్ద జన సందడి

వాజేడు, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లిలోని బొగత జలపాతానికి పర్యాటకుల తాకిడి పెరిగింది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇక్కడ జలకళను సంతరించుకుంది. పాలనురగలా కిందకు దుంకుతున్న జలధారలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం జలపాతం వద్ద జన సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులతో బొగత కళకళలాడింది. జలపాతం అందాలను పర్యాటకులు కెమెరాల్లో బంధిస్తూ ముచ్చటపడ్డారు. ముందు భాగంలో ఉన్న ఈత కొలనులో జలకాలాడుతూ సందడి చేశారు.

ఆలోచనలకు అందలం

- ఐడియాకు అవార్డులు
- ఇన్‌స్పైర్ సైన్స్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం
- 6 నుంచి 12వ తరగతుల విద్యార్థులు అర్హులు



ఎంబ్లమ్

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ప్రదర్శన కోసం 2025-26 సంవత్సరానికి నిర్వహించే ఇన్‌స్పైర్ అవార్డుల ఎంపిక కోసం దరఖాస్తులు కోరుతున్నారు. విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, పోటీతత్వంపెంపొందించాలన్న లక్ష్యంతో ఏటా అవార్డులకు ఎంపిక చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సైన్స్, టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ అవార్డుల కోసం ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూళ్లు, యూపీఎస్, జూనియర్ కళాశాలల నుంచి దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు పూర్తి చేయడానికి సెప్టెంబరు 15 చివరి తేదీగా జిల్లా అధికారులు సూచిస్తున్నారు. గడువు ఎక్కువగా ఉందని ఎదురు చూడకుండా ఐదుగురు విద్యార్థుల వివరాలతో దరఖాస్తులు పూర్తి చేయడానికి వెంట నే చర్యలు తీసుకోవాలని నిర్దేశిస్తున్నారు.

దరఖాస్తు ఎలా..

హైస్కూల్ నుంచి 6 నుంచి 10 తరగతులు, జూనియర్ కళాశాలల నుంచి 11, 12 తరగతుల నుంచి ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసి వారి పేర దరఖాస్తులు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లో సమర్పించాల్సిఉంటుంది. సాంఘిక సంక్షేమ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ట్రైబల్ వెల్ఫేర్, ప్రభుత్వ హైస్కూళ్లు, యూపీఎస్‌లు,జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్, ప్రైవేటు స్కూళ్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం విద్యార్థుల పాస్‌పోర్టు ఫొటోలు, బ్యాంక్ అకౌంట్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్, బ్రాంచి పేరు, విద్యార్థి పేరు, తండ్రి పేరు, ఆధార్ నంబర్, పుట్టిన తేదీ, కులం, ప్రాజెక్టు పేరు వివరాలు అవసరం. చేపట్టబోయే ప్రాజెక్టు పేరు(స్వచ్ఛ భారత్, స్వస్థ్ భారత్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా), ప్రాజెక్టుపై 100 పదాలతో కూడిన పీడీఎఫ్ ఫైల్, గైడ్ టీచర్ పేరు, హెచ్‌ఎం పేరు అప్‌లోడ్ చేయాలి.



ఇన్‌స్పైర్‌లో పాల్గొన్న విద్యార్థులు

మొబైల్ యాప్‌లో కూడా...

వెబ్‌సైట్‌లోనే కాకుండా మొబైల్ యాప్ ద్వా రా కూడా అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ప్లే స్టోర్ నుంచి ఇన్‌స్పైర్ మనక్ అనే యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. విద్యార్థుల పేర్లు బ్యాంక్ పాస్ బుక్కులో ఎలా ఉంటే నింపాలి. అలాగే జాయింట్ అకౌంట్ అయితే విద్యార్థి పేరు ముందు ఉండేలా చూసుకోవాలి.

ఇన్‌స్పైర్ ఎందుకు..

ఇన్‌స్పైర్ సైన్స్ అవార్డుల కోసం దరఖాస్తు చేయడం ఎందుకంటే స్కూళ్లలో సైన్స్ బోధించడం ద్వారా కాకుండా ప్రయోగాలు చేయడం ద్వారా నేర్చుకోవాలన్న విషయం ఆధారంగా ప్రపంచ దేశాలన్నీ ప్ర యోగాత్మకంగా అభ్యసన విధానాలు రూపొందించుకున్నాయి. పాఠశాల దశలోనే విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలు, సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించాలన్న లక్ష్యంతో ఏటా ఇన్‌స్పైర్ అవార్డులు అందిస్తున్నారు. ఇన్‌స్పైర్ కింద ఎంపికైన విద్యార్థికి అతని అకౌంట్‌లో రూ.10వేలు సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాల కోసం అందిస్తారు. ఈ మొత్తంతో ఎంపికైన విద్యార్థులు ప్రాజెక్టుల తయారీకి, రవాణా, ఇతర ఖర్చులకు వినియోగిస్తారు.

అన్ని పాఠశాలలు దరఖాస్తు చేయాలి



ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు జిల్లాలోని అన్ని స్కూళ్లకు చెందిన 6 నుంచి 12వ తరగతుల విద్యార్థులు ఐదుగురి చొప్పున దరఖాస్తు చేసుకోవాలి. దీని కోసం ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు, హెచ్‌ఎంలు కృషి చేయాలి. ప్రాజెక్టులు, విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో త్వరగా అప్‌లోడ్ చేయాలి.

– ఉపేందర్, జిల్లా సైన్స్ అధికారి

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక చట్టం తేవాలి

- ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు జయబాబు



సమావేశంలో మాట్లాడుతున్న జయబాబు

ఏటూరునాగారం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏటీఏ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయిపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986, 2020ను అనుసరించి ఐదో షెడ్యూల్ ప్రాంతంలో లోకల్ చట్ట రూపకల్పనకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్(టీఏసీ) సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. టీఏసీ తీర్మానం చేసి, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో ఈ ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్-2 భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అప్‌గ్రేడ్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పోస్టులను మంజూరుచేసి నియామకాలు చేపట్టాలని జయబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈసం రమేష్‌ను నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ములుగు జిల్లా కమిటీని కూడా ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా తొలెం చిరంజీవి, గౌరవ అధ్యక్షుడిగా ఇర్పా వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు ఇర్పా బాలాజీ, జిల్లా కోశాధికారిగా సిద్ధబోయిన భుజంగరావు, జిల్లా జాయింట్ సెక్రటరీగా సూతారి రమేష్, జిల్లా మహిళా కార్యదర్శులుగా పూణెం రోజారాణి, కబ్బాక మానస, అట్టం భాగ్యలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా మడప ఈశ్వరరావు, చింత శేషానర్సింహరావు, చింత సతీష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు ఉయిక శంకర్, ఏటీఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సోయం హనుమంతరావు, బి.పర్వమేశ్వరావు, సింగ రవిబాబు, కొర్స రాజేష్, పద్దం సూర్యనారాయణ, తాటి నాగరాజు, సిద్దబోయిన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్‌తో గొడవ.. డబ్బులు లాక్కెళ్లిన ప్రయాణికుడు

- పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు



డబ్బులు లాక్కెళ్లిన ప్రయాణికుడిని పట్టుకున్న స్థానికులు

జనగామ, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : కండక్టర్‌తో గొడవపడి అతని చేతిలో ఉన్న డబ్బులు లాక్కెళ్లిన ఘటన జనగామలో గాంధీ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కండక్టర్ శంకర్ కథనం ప్రకారం.. జనగామ డిపోకు చెందిన బస్సు సిద్దిపేట నుంచి జనగామకు వస్తోంది. జనగామ కోర్టు వద్ద ఓ ప్రయాణికుడు బస్సు ఎక్కాడు. జిల్లాకేంద్రం కావడంతో టికెట్ జారీని క్లోజ్ (టిమ్ సర్వీస్) చేసినట్లు కండక్టర్ తెలిపాడు. దీంతో సదరు ప్రయాణికుడు ఆగ్రహంతో కండక్టర్‌ను దుర్భాషలాడాడు.ఈక్రమంలోనే గాంధీ విగ్రహం వద్దకు రాగానే బస్సు స్లో అయింది. దీంతో సదరు ప్రయాణికుడు కండక్టర్ చేతిలో ఉన్న నగదును, టికెట్ల జారీ వివరాలు నమోదు చేసే ఎస్ఆర్ పేపర్‌ను లాక్కొని బస్సు దూకి పారిపోయాడు. ప్రయాణికులు, కండక్టర్ కేకలు వేయడంతో స్థానికులు పారిపోతున్న అతడిని పట్టుకున్నారు. ఎస్ఆర్ పేపర్‌ను ఎక్కడో పడేశాడు. స్థానికులు పోలీసులు సమాచారం అందించగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మద్యం మత్తులో చేశాడా? ఉద్దేశపూర్వకంగానే దొంగతనం చేశాడా? అని పోలీసులు ఆరా తీస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇసుక లారీ ఢీకొని వృద్ధుడి మృతి



భాస్కర్ మృతదేహం

ఏటూరునాగారం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ఇసుక లారీ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో శివాపురం గ్రామానికి చెందిన శ్రీలోజు భాస్కర్‌చారి(65) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాల మేరకు... బస్సులో వస్తున్న తన భార్యను ఇంటికి తీసుకెళ్లేందుకు భాస్కర్‌చారి శివాపురం నుంచి చిన్నబోయినపల్లికి వచ్చాడు. ప్రధాన రహదారి దాటుతుండగా అదే సమయంలో వేగంగా వస్తున్న ఇసుక లారీ ఆయన్ను ఢీకొంది. దీంతో భాస్కర్‌చారి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సామాజిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. భాస్కర్‌చారి మృతికి కారణమైన సూర్యాపేట జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ బొంత రమేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



కొమ్ములవంచలో దగ్ధమవుతున్న ఇల్లు

గూడూరు, జూలై 6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం శివారు కొమ్ములవంచలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కొమ్ములవంచకు చెందిన చేరాల సోమయ్య వడ్రంగి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు చెలరేగి, ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న వస్తువులు, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్ని ఆహుతైపోయాయి. దీంతో భారీ మొత్తంలో నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు సోమయ్య ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

పట్టాభిషేకానికి సర్వం సిద్ధం



విద్యార్థులకు సూచనలిస్తున్న అధ్యాపకులు

» నేడు కేయూ 23వ స్నాతకోత్సవం
» హాజరు కానున్న గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ

కేయూ క్యాంపస్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కాకతీయ వర్సిటీ సోమవారం జరిగే స్నాతకోత్సవానికి సిద్ధమైంది. కొన్నిరోజులుగా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పట్టాల పండగకు సమయం ఆసన్నమైంది. గవర్నర్, వర్సిటీ చాన్సలర్ జిష్ణుదేవ్‌వర్మ చేతులమీదుగా తమ పీహెచ్‌డీ పట్టాలు, బంగారు పతకాలు అందుకునేందుకు విద్యార్థులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేయూలో నేడు 23వ కాన్వకేషన్ జరుగనుంది. కేయూలోని 8 విభాగాలైన ఆర్ట్స్, సోషల్ సైన్స్, సైన్స్, ఫార్మసీ, ఇంజనీరింగ్, న్యాయశాస్త్రం, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్ విభాగాల్లో 2020 నుంచి 2025 జూలై ఆఖరు వరకు డాక్టరేట్ సాధించిన 387 మందికి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాలను అందిస్తారు. అలాగే 2015-16 నుంచి 2020-21 ఆరేళ్లకాలంలో 373 మందికి 564 బంగారు పతకాలను అందచేస్తారు. ఆర్ట్స్ విభాగంలో 60, సైన్స్‌లో 161, ఫార్మసీలో 48, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో 66, సోషల్ సైన్స్‌లో 88, ఎడ్యుకేషన్‌లో 25, న్యాయశాస్త్రంలో 72, ఇంజనీరింగ్ విభాగంలో 44 మందికి బంగారు పతకాలను ఇస్తారు.

స్టీరింగ్‌తో పాటు సబ్ కమిటీలు పనులు

కాన్వకేషన్ పనుల కోసం ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి చైర్మన్‌గా, సభ్యులుగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి మనోహర్, ప్రొఫెసర్ వరలక్ష్మి, డీవీ ప్రొఫెసర్ వాసుదేవారెడ్డిలతో కమిటీని నియమించారు. అలాగే 10 విభాగాలుగా కాన్వకేషన్ పనులను విభజించి ప్రొఫెసర్ నేతృత్వంలో ప్రత్యేక సబ్ కమిటీలు ఏర్పాటు చేసి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా జాగ్రత్తలు చేపట్టారు.

అడుగడుగునా వలంటీర్లు

ఆడిటోరియంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వలీంటర్లను అడుగుఅడుగునా నియమించారు. ఆడిటోరియం లోపల అతిథులకు సహాయపడేందుకు ఎన్‌సీసీ కేడెట్లతో పాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లను నియమించారు. ఎన్‌సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ డాక్టర్ బి.మంజుల సూచనలు చేశారు. క్యాంపస్‌లోకి వచ్చే వారికి మంచినీటితో పాటు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

2వేల మందికి భోజనాలు

కాన్వకేషన్‌లో పాల్గొనే పీహెచ్‌డీ, బంగారు పతకాలు పొందనున్న అభ్యర్థులందరికీ భోజనాలను ప్రొఫెసర్ వై.వెంకయ్య, ప్రొఫెసర్ ఎల్‌పీ రాజ్‌కుమార్‌ల నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు. సుమారు2 వేల మందికి పైగా భోజనాలు చేస్తారని భావిస్తున్నారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంలు కేయూ గెస్ట్‌హౌస్‌లో భోజనాలు చేస్తారు. అలాగే అతిథులతో పాటు విద్యార్థులు, ఇతర సిబ్బందికి కేయూ స్పోర్ట్స్ బోర్డు కాంప్లెక్స్‌లో, వర్సిటీ పాత అడ్మిషన్ల డైరెక్టరేట్‌లో ఏర్పాట్లు చేశారు.

ఏర్పాట్లు పూర్తి..

కేయూ ఆడిటోరియంలో స్టేజీ అరేంజ్‌మెంట్లు పూర్తయ్యాయి. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు ముఖ్య అతిథి సీఎస్ఐఆర్-ఐఐసీటీ డైరెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రంతో పాటు అకడమిక్ సెనెట్ సభ్యులు, పాలక మండలి సభ్యులు, 8 విభాగాల డీన్లు స్టేజీపై కూర్చుంటారు. ఈ మేరకు సీట్లపై స్టిక్కరింగ్ చేశారు. ఆడిటోరియం మొత్తంలో వీవీఐపీలు, వీఐపీలు, పీహెచ్‌డీ అందుకునే అభ్యర్థులు, గోల్డ్ మెడల్స్ పొందనున్న విద్యార్థులు కూర్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్టేజీపై పట్టాలతో పాటు, బంగారు పతకాలను అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆయా విభాగాల డీన్లు పీహెచ్‌డీ అందుకునే అభ్యర్థులతో ప్రత్యేక ప్రమాణాలు చేయిస్తారు.

సర్వాంగ సుందరంగా ఆడిటోరియం

కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆడిటోరియం చుట్టూరా రంగు రంగుల వర్సిటీ జెండాలతో కళకళలాడుతోంది. అలాగే ఆడిటోరియం చుట్టూరా కట్టెలతో కంపౌండ్ ఏర్పాటు చేశారు. డాక్టరేట్ పొందే అభ్యర్థులనే ఆడిటోరియంలోనికి అనుమతిస్తారు. అభ్యర్థులతో వచ్చే వారు కాన్వకేషన్‌ను తిలకించేందుకు భారీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే కరెంట్ కోసం ప్రత్యామ్నంగా జనరేటర్లను ఏర్పాటు చేశారు.

భారీగా పోలీస్ బందోబస్తు

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో వర్సిటీలో పోలీస్ బందోబస్తును భారీగా ఏర్పాటు చేశారు. గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ప్రొటోకాల్, పోలీసులు గౌరవవందనం చేయనున్నారు. ఆడిటోరియం వద్ద పోలీసులు పాస్‌లు ఉన్నవారిని లోనికి పంపేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

వెబ్ చానల్ ఏర్పాటు

కేయూ ఆడిటోరియంలో సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగే కాన్వకేషన్ ప్రోగ్రామ్‌ను ప్రత్యేకంగా వీక్షించేందుకు లైవ్ వెబ్ చానల్‌ను ఏర్పాటు చేశారు. https://www.youtube.com/live/ NXJFo 9IN2v4? అనే వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

షెడ్యూల్ ఇదే..

కేయూలో సోమవారం ఉదయం 9.30 గంటలకు డాక్టరేట్‌తో పాటు బంగారు పతకాలు పొందనున్న అభ్యర్థులందరూ ఆడిటోరియం వద్ద రిపోర్ట్ చేయాలి. 10.30 గంటలకు గేట్‌ను మూసివేస్తారు. 11 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వర్సిటీకి చేరుకుంటారు. 11.25 గంటలకు గవర్నర్‌కు గౌరవ వందనం చేస్తారు. 11.30 గంటలకు ఆడిటోరియంలో అకడమిక్ సెనెట్ సమావేశం జరుగుతోంది. 11.35 గంటలకు గ్రూప్‌ఫొటో, ప్రొఫెషన్, 11.40 గంటలకు కాన్వకేషన్‌ను ప్రారంభిస్తారు. 11.45 గంటలకు అడ్మినిస్ట్రేటివ్ ఓత్(ప్రమాణం), 11.50 గంటలకు వైస్‌చాన్స్‌లర్ రిపోర్టు, 12 గంటలకు ముఖ్యఅతిథి శ్రీనివాసరెడ్డి ప్రసంగం, 12.10 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగం, 12.20 గంటలకు పీహెచ్‌డీ డిగ్రీలు, బంగారు పతకాల ప్రదానోత్సవం ఉంటుంది. 1.05 కృతజ్ఞతలు, 1.10 కాన్వకేషన్ ముగింపు, 1.12 గంటలకు జాతీయ గీతాలపాలతో కార్యక్రమం ముగుస్తోంది.



ఎన్‌సీసీ కేడెట్లు, వలంటీర్లకు సూచనలిస్తున్న అధ్యాపకులు



వేడుకలను తిలకిస్తున్న ప్రజలు



బోనం ఎత్తుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

శరణు శరణు బీరన్నా!

» ఉర్సు, కరీమాబాద్‌లో ఘనంగా బోనాల పండుగ
» ఆకట్టుకున్న డిల్లెం-బల్లెం నృత్య, ఖడ్గ విన్యాసాలు
» బోనాలతో తరలి వచ్చిన మహిళలు
» 'గావు' తంతు చూసేందుకు ఎగబడిన భక్త జనం
» హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు

కరీమాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): తొలిఏకాదశి పర్వదినాన కురుమల ఆరాధ్య దైవమైన బీరన్నస్వామికి కురుమలు ఘనంగా బోనాలు సమర్పించారు. ఆదివారం ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలతో ఉన్న మహిళలు భక్తిభావంతో బోనాలను ఎత్తుకొని సాయంత్రం ఆలయాలకు బయలుదేరారు. చిన్న పెద్ద అంతా కలసికట్టుగా బీరన్నకు బోనం సమర్పించేందుకు తరలి రావడంతో ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాలు జనంతో నిండిపోయాయి. వేడుకలను తిలకించేందుకు వచ్చిన అశేష భక్త జనంతో దారులన్నీ బీరన్న నామస్మరణతో మారుమోగాయి. బీరన్నకుంటలోని ఆలయ ప్రాంగణాలు బోనాలతో నిండిపోయాయి. ఉదయం నుంచే బీరన్న, కామరతి, అక్క మహంకాళి దేవతామూర్తుల దర్శనం కోసం ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. బోనాలతో ఆలయానికి చేరుకున్న కురుమలు తమ ఆరాధ్యదైవం బీరన్నస్వామి, కామరతి, అక్కమహంకాళిలను తన్మయత్వంతో కొలిచి, నిండు మనస్సుతో బోనాలు సమర్పించారు. మొక్కలు చెల్లించి పిల్లపాపలను సల్లంగ సూడాలని ప్రార్థించారు.

ఉర్సులో కురుమల కులపెద్ద మరుపల్ల రవి ఇంటి నుంచి ఉదయం పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయంలో బీరన్నకు, కామరతి దేవతామూర్తులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్య సమాజ్ జెండాను చేతబూని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి బీరన్నకుంటలోని ఆలయానికి చేరుకున్నారు. ఒగ్గు కళాకారులు ఆచారం ప్రకారం సుంకు బియ్యం పిడికెడు తీసుకొని ఇంటింటికి తిరుగుతూ బోనాలను చేయల్సిందిగా చాటింపు చేశారు. ఆ సుంకు బియ్యానికి తమ బియ్యాన్ని కలిపి బీరన్నకు బోనం సిద్ధం చేశారు. బోనాలు బయలుదేరిన సందర్భంలో చెట్లవారి గడ్డ నుంచి బీరన్నలు చేసిన నృత్య విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

అలాగే కరీమబాద్ కురుమల భవనం నుంచి ఆనవాయితీ ప్రకారం ఆలయ కమిటీ అధ్యక్షుడు కొరె కృష్ణ, కమిటీ బాధ్యులు పట్టు వస్త్రాలు, జాతీయ జెండాను చేతబూని పురవీధుల్లో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. బీరన్నలు ఇంటింటికీ తిరుగుతూ బోనాలను చేయాల్సిందిగా చాటింపు చేశారు. బోనాలను అన్ని సిద్ధం చేశాక సాయంత్రం మహిళలు భక్తి పారవశ్యంతో తలపై బోనాలతో కరీమాబాద్ పురవీధులు గుండా ఆలయానికి బయలుదేరారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు బోనాలతో ముందుకు కదిలారు. ఈ సందర్భంగా బీరన్నలు చేసిన డిల్లెం.. బల్లెం నృత్యాలు, ఖడ్గ విన్యాసాలు, బొమ్మలగుడి సమీపంలో బొడ్రాయి వద్ద గొర్రెపిల్లను గావు పట్టడం ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయి. ఈ గావుపట్టే తంతును చూసేందుకు భక్తులు, ప్రజలు పోటీపడ్డారు. గావు పట్టిన రక్తాన్ని భక్తులు నుదుటన తిలకంగా దిద్దుకున్నారు. బోనమెత్తిన మహిళలు ఒకరి తరువాత ఒకరు గావు పట్టిన గొర్రెపిల్లను దాటుతూ ఆలయానికి చేరుకున్నారు.



బోనంతో యువతి

భారీ పోలీసు బందోబస్తు

వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బోనాలతో వస్తున్న మహిళలకు రక్షణగా రోప్ పార్టీని ఏర్పాటు చేశారు. ఏఎస్పీ శుభం ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సీఐలు బొల్లం రమేష్, గోపి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

బీరన్న బోనాలు ఎంతో ప్రత్యేకం : మంత్రి కొండా సురేఖ

ఉర్సు, కరీమాబాద్ ప్రాంతంలో బీరన్న బోనాల పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం ఆమె మేయర్ గుండు సుధారాణితో కలిసి కరీమాబాద్ బొడ్రాయి వద్ద బోనం ఎత్తుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేవాదాయ శాఖమంత్రిగా తాను ఈ కార్యక్రమంలో పాల్గొనం ఆనందంగా ఉందన్నారు. శతాబ్దాల కిందట ఇక్కడ కలరా వచ్చి ప్రజలు ప్రాణాలు కొల్పోతున్న తరుణంలో పెద్దలు.. "ఈ వ్యాధి నుంచి మమ్మల్ని కాపాడు బీరన్న, నీకు బోనం సమర్పించుకుంటాం" అంటూ శరణు వేడుకోగా సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాడని.. అప్పటి నుంచి ఈ బోనాల ఉత్సవాలు, గావు పట్టే కార్యక్రమాలు క్రమం తప్పకుండా కురుమలు నిర్వహిస్తూ వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో తొలి బోనం వరంగల్ భద్రకాళిదే అనుకున్నా కానీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సంకల్పం నెరవేరలేదని, త్వరలో పునరాలోచన చేస్తామని అన్నారు. బోనాల జాతరకు తాను సహకారం అందిస్తానని, బీరన్న కృపతో ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కురుమలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్‌రాజ్, మీసాల ప్రకాష్ తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సైతం వేడుకలకు హాజరై మొక్కులు చెల్లించారు.



బోనం ఎత్తుకున్న మంత్రి సురేఖ, మేయర్ సుధారాణి

కోటలో పీరీల సందడి

» భక్తిశ్రద్ధలతో ఊరేగించిన ముస్లిం యువకులు
» పాల్గొన్న మంత్రి సురేఖ, మేయర్



ఖిలా వరంగల్‌లో పీరీలను ఊరేగిస్తున్న ముస్లింలు



పీరీలకు పూలమాల వేసి, కుడుకలు కడుతున్న ముస్లింలు

ఖిలావరంగల్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం ఖిలావరంగల్ మధ్యకోటలోని ఆషూర్‌ఖానా దర్గాలో ఏర్పాటుచేసిన పీరీల వద్ద ఆమె ప్రార్థన చేశారు. ముందుగా మతపెద్దలు దట్టీ కట్టి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పీరీలను ఊరేగించారు. మంత్రి సురేఖ, మేయర్ గుండు సుధారాణిని శాలువాలతో సన్మానించారు. ముస్లిం యువకులు పీరీల చుట్టూ చేరి 'అస్సైదులా' అంటూ ఊరేగింపు నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు ఖిలావరంగల్‌తో పాటు శివారు ప్రాంతాలైన చింతల్, శంభునిపేట, ఉర్సు, కరీమాబాద్, వరంగల్ నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు తరలివచ్చారు. పీరీలకు బుక్క, గులాలు, కుడుకలు, పూలమాలలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యకోటలోని ఆషూర్‌ఖానాదర్గా నుంచి పిల్లల పార్కు, ముస్లిం కాలనీ, ఖిలావరంగల్ చెమన్, పడమర కోట నుంచి పీరీలను ఊరేగించి ఖమ్మంరోడ్‌లోని బావిలో నిమజ్జనం చేశారు. మిల్స్‌కాలనీ, ఇంతేజార్‌గంజ్ సీఐలు బండి రమేష్, గోపి, ఎస్ఐలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్‌రాజ్, మీసాల ప్రకాశ్, కార్పొరేటర్లు వెల్పుగొండ సువర్ణ-సురేష్, బైరబోయిన ఉమా-దామోదర్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య, నలిగంటి బెబ్బులి, కాంగ్రెస్ నాయకులు బెడిద వీరన్న, పోశాల సారంగపాణి, బైరబోయిన రవీందర్, సంగరబోయిన చందర్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ జరిగేనా?

వర్షాకాలం ప్రారంభమైనా చర్యలు శూన్యం » ఎదురుచూస్తున్న మత్స్యకారులు



మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి సమస్యను వివరిస్తున్న మత్స్య సహకార సంఘాల నాయకులు (ఫైల్)

బాలసముద్రం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను చిన్నచూపు చూస్తోందని పలువురు మత్స్య సహకార సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనా మత్స్యకారులకు అందించే చేపపిల్లల పంపిణీ పట్ల ఇంతవరకు ప్రభుత్వం దృష్టి సారించడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం అభివృద్ధి కోసం ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో రాష్ట్రంలో ప్రజలకు పౌష్టికాహారం సమకూర్చే మత్స్య సంపద ఎంతగానో పెంపొందింది. గతంలో చేపలను ఇతర రాష్ట్రాలను దిగుమతి చేసుకోగా ప్రస్తుతం రాష్ట్రంలోనే సమృద్ధిగా చేపలు లభిస్తున్నాయి.



విత్తన పెట్టుబడి మినహా ఎలాంటి వ్యయం లేకుండా జలాశయాల్లో చేపలు ఎదిగి పెట్టుబడికి సుమారు వంద రేట్ల సంపద సమకూరుతోంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా గత సంవత్సరం చేపపిల్లల సరఫరాకు టెండర్లను పిలవడం ఆలస్యం కావడంతో చేపపిల్లల ఉత్పత్తి ఆలస్యంగా ప్రారంభమై అక్టోబరులో చేప ప్లిలలను పంపిణీ చేశారు. సాధారణంగా జూలై, ఆగస్టు నెలల్లో భారీ వర్షాలు కురిసి జలాశయాల్లో నీరు చేరుతుంది. కనీసం సెప్టెంబరు నెలలోనైనా చేప పిల్లలను నీటిలో వదిలితే పూర్తిస్థాయిలో చేపలు ఎదిగి మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మత్స్య మంత్రిత్వ శాఖ సీఎం రేవంత్‌రెడ్డి ఆధీనంలో ఉండడంలో నిత్యం బిజీగా ఉండే ఆయన సరైన దృష్టి సారించలేకపోయారని ఇటీవల నూతనంగా మత్స్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి చొరవ తీసుకోవాలని మత్స్యకార్మిక నాయకులు కోరుతున్నారు.

కాగా, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల నాయకులు మత్స్య శాఖ మంత్రిని హైదరాబాద్‌లోని మంత్రి చాంబర్‌లో కలిసి సమస్యలను విన్నవించారు. చేప పిల్లల పంపిణీ ప్రక్రియ ఆలస్యం అవుతోందని, వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల మత్స్యసహకార సంఘాలను ఏర్పాటు చేయగా కేవలం 12 జిల్లా సహకార సంఘాలకే ఎన్నికలు నిర్వహించారని, మిగతా 21 జిల్లా సంఘాలకు ఇంత వరకు ఎన్నికలు నిర్వహించలేదని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 1200 పైచిలుకు గల ప్రాథమిక మత్స్య సహకార సంఘాలకు కూడా ఇంత వరకు ఎన్నికలు నిర్వహించలేదని అన్నారు. సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించినా ఇంత వరకు ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. మంత్రి వెంటనే చర్యలు చేపట్టి సకాలంలో చేపపిల్లల పంపిణీతో పాటు సహకార సంఘా లకు ఎన్నికలు నిర్వహించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

బీటెక్ విద్యార్థినికి చేయూత

» రూ.1.07 లక్షల సాయం అందించిన విద్యా ఫౌండేషన్

హనుమకొండ, జూలై 6 (ఆంధ్రజ్యోతి): నిరుపేద బీటెక్ విద్యార్థినిని విద్యా ఫౌండేషన్ ఆదుకున్నది. ఆర్థిక సాయం అందజేసింది. అనంత సాగర్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కొంగల హాసినికి కళాశాల ఫీజు నిమిత్తం ఆమెరికాలో ఉంటున్న కొండపల్లి దీప్తి ఆర్థిక సహకారంతో రూ.1,07,000ల చెక్‌ను విద్యాఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్, ఒయాసిస్ ఆశ్రమ నిర్వాహకులు ఒద్దిరాజు ప్రకాశ్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ విజ్ఞప్తి మేరకు హాసినిని దత్తత తీసుకొని యేటా పీజు చెల్లిస్తూ విద్యాభివృద్ధి కోసం పాటు పడడం అభినందనీయం అన్నారు. బాలికల సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్న దీప్తికి ఫౌండేషన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డి, సభ్యులు వెల్దండి లీల, టి.నర్సింగరావు, వైద్యుల వాణీరాణి, కడుదుల సోమన్న, ఉదయ్, కార్తీక రాజు, కాంచనపల్లి అనిత, మహ్మద్ రఫీ, కొక్కుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో ఇన్‌చార్జిలే దిక్కు

» 6 జిల్లాలకు ఇన్‌చార్జి డీఈవోలే..
» 76 మండలాలకూ ఇన్‌చార్జి ఎంఈవోలే ..
» పర్యవేక్షణ లోపించడంతో కుంటుపడుతున్న విద్యా వ్యవస్థ



వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యాశాఖలో ఇన్‌చార్జిల పాలనతో విద్యాభివృద్ధి కుంటుపడుతోంది. పర్యవేక్షణ చేయాల్సిన డీఈవోలు, ఎంఈవోల పోస్టుల్లో ఇన్‌చార్జిలే కొనసాగుతున్నారు. జిల్లాల పునర్విభజన జరిగి తొమ్మిదేళ్లు గడుస్తున్నా.. విద్యాశాఖలో ఇప్పటికీ ఇన్‌చార్జిలతోనే నెట్టుకొస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారులుగా ఇన్‌చార్జిలే కొనసాగుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని 76 మండలాల్లోనూ ఇన్‌చార్జి ఎంఈవోలే పర్యవేక్షణ బాధ్యతలు కొనసాగిస్తున్నారు. అసలే ఇన్‌చార్జిల పాలన అంటే... అందులోనూ అన్‌క్వాలిఫైడ్ డీఈవోలతో విద్యాశాఖకు తీరని నష్టం వాటిల్లుతోందని విద్యారంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అంతా ఇన్‌చార్జిల పర్యవేక్షణే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యాశాఖ మొత్తం ఇన్‌చార్జిల పర్యవేక్షణలో కొనసాగుతోంది. వరంగల్ జిల్లాలో 13 మండలాలు ఉండగా అన్ని మండలాల్లో హెడ్మాస్టర్లే ఇన్‌చార్జి ఎంఈవోలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. హనుమకొండలో 14 మండలాలకు, జనగామలో 12 మండలాలకు, జయశంకర్ భూపాలపల్లిలో 12 మండలాలకు, ములుగులో 9 మండలాలకు, మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 16 మండలాలకు హెడ్మాస్టర్లే ఇన్‌చార్జి ఎంఈవోలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే 76 మండలాల్లో ఒక్క పూర్తిస్థాయి ఎంఈవో లేకపోవడం గమనార్హం.

తూతూ మంత్రంగా తనిఖీలు

జిల్లా స్థాయిలో ఎఫ్ఏసీ డీఈవోలు, మండల స్థాయిలో ఇన్‌చార్జిలతో ఎంఈవోలతో తూతూ మంత్రపు తనిఖీలతోనే వెల్లబుచ్చుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలియని అయోమయంలో విద్యాశాఖ ఉందంటే అతిశయోక్తి కాదు. డిప్యూటీ ఈవోలు, ఏడీలు, డైట్ లెక్చరర్లకు డీఈవోలుగా బాధ్యతలు అప్పగించడం, హెచ్ఎంలకు ఎంఈవోలుగా బాధ్యతలు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం కనిపిస్తోంది.

ఆరుగురు ఇన్‌చార్జిలే..

ఉమ్మడి వరంగల్‌లోని ఆరు జిల్లాలకు ఎఫ్ఏసీ డీఈవోలే దిక్కుగా మారారు. వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాలకే అసిస్టెంట్ డైరెక్టర్ల(ఏడీ)లకు డీఈవోలుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పగా, హనుమకొండలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌కు, మహబూబాబాద్‌లో డైట్ లెక్చరర్‌కు, ములుగు జిల్లాలో డీఐఈవో (ఇంటర్మీడియెట్ విద్యాశాఖాధికారి)కు ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. వీరిలో వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు అన్‌క్వాలిఫైడ్ ఏడీలు ఎఫ్ఏసీ డీఈవోలుగా వ్యవహరిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా ఎఫ్ఏసీ డీఈవో మరో రెండు నెలల్లో ఉద్యోగ విరమణ పొందనుండగా ములుగు జిల్లా ఎఫ్ఏసీ డీఈవోగా బాధ్యతలు చేపట్టేందుకు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. దీంతో ములుగు జిల్లా కలెక్టర్ తాత్కాలికంగా డీఐఈవోకు ఎఫ్ఏసీ డీఈవోగా బాధ్యతలు అప్పగించారు.

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, జూలై 6(ఆంధ్రజ్యోతి): పేదలు, అణగారిని వర్గాల హక్కులు, కులం, అసమానత్వం, అంటరానితనం తదితర సమస్యలపై పోరాటం చేసిన యోధుడు భారతరత్న, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే టి.రాజయ్య అన్నారు. ఆదివారం నిర్వహించిన జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీవో ఆఫీసు ఎదుట ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, మారపల్లి ప్రసాద్, గుర్రం శంకర్, చింత శ్రీను పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చౌడారం పాఠశాలలో పూర్వ విద్యార్థులు

జనగామ కల్చరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): చౌడారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. జెడ్పీఎస్ఎస్ చౌడారం 2010-11 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం చౌడారంలోని జెడ్పీఎస్ఎస్‌లో సమావేశమయ్యారు. 15ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



గాయపడిన మహేష్

బచ్చన్నపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రం సమీపంలో ఆదివారం జరిగింది.జనగామ మండలం పెద్దపహాడ్‌కు చెందిన మహేష్ ద్విచక్ర వాహనంపై భార్య, కూతురుతో కలిసి కొన్నె గ్రామానికి వెళ్తున్నాడు. సదాశివపేట రహదారి వైపు నుంచి వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఢీ కొట్టాడు. దీంతో మహేష్‌కు తీవ్ర గాయాలుకాగా, జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

అంకూస్‌కు ఉత్తమ ఎక్సలెన్సీ అవార్డు



జఫర్‌గడ్, జూలై 6(ఆంధ్రజ్యోతి): తపాలా శాఖలో విశేష సేవలందించినందులకు జఫర్‌గడ్ పోస్టాఫీసులో పనిచేస్తున్న మహ్మద్ అంకూస్ వరంగల్ డివిజనల్ స్థాయి ఉత్తమ ఎక్సలెన్సీ అవార్డును సాధించారు. ప్రజలు, ఖాతాదారుల నుంచి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించడం, ఇతర తపాలా సేవలందించడంలో మొదటి స్థానం సాధించారు. ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో అంకూస్‌కు వరంగల్ పోస్టల్ ఎస్పీ రవికుమార్, నార్త్‌పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సైదా ఉత్తమ ఎక్సలెన్సీ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ఘనంగా ఏకలవ్య జయంతి

జనగామ రూరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ఏకలవ్య జయంతి వేడుకలను జనగామలో ఘనంగా నిర్వహించారు. ఎరుక సంఘం జిల్లా అధ్యక్షుడు దేవర ఎల్లయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏకలవ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఎల్లయ్య మాట్లాడుతూ విలువిద్యలో ఏకలవ్యునికి ఎవరూ సాటిలేరన్నారు. అటవీ హక్కులను స్థానిక ఆదివాసులకే ఇవ్వాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిద్ధిని రాములు, అంగడి మల్లయ్య, అంగడి పోశయ్య, ఉప్పలయ్య, డి.రాము, ఎం.యాదయ్య పాల్గొన్నారు.

మంత్రికి 'మత్స్యకారుల జీవనం' సంపుటి



పాలకుర్తి, జూలై6(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల జీవన విధానంపై బమ్మెరకు చెందిన వైద్యురాలు మాచెర్ల రక్షిత వ్యాస సంపుటిని తీసుకువచ్చారు. చేపల పెంపకంపై ఆధారపడిన మత్స్యకారుల జీవితంపై 11 పేజీల వ్యాస సంపుటిని ప్రచురించారు. ముదిరాజులు, మత్స్యకారులు దేశ తలసరి ఆదాయం పెంపులో ఏ విధంగా తోడ్పడ్డారో వివరించారు. సదరు వ్యాస సంపుటిని ఆదివారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి వాకిటి శ్రీహరికి అందచేశారు.

సిద్దులగుట్ట స్వాగత తోరణంకు భూమిపూజ



బచ్చన్నపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కొడవటూరు కమాన్ వద్ద నిర్మించనున్న స్వాగత తోరణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. సిద్దిపేటకు చెందిన వల్యాద్రి చందన-రమణారెడ్డి దంపతులు రూ.10.50 లక్షలతో తోరణ నిర్మాణానికి ముందుకు రాగా, ప్రధాన పూజారి ఓంనమఃశివాయ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఈవో చిందం వంశీ, చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, ధర్మకర్తలు నిమ్మ కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, భాస్కర్, రాములు, రాజయ్య, నేతలు జంగిటి విద్యానాథ్, అల్వాల ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, మహేందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.









చిలుపూర్‌లో భక్తుల సందడి, స్వామివారి ప్రత్యేక అలంకరణ, గుండ్లగడ్డ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల పూజలు, స్టేషన్ ఘన్‌పూర్ తిరుమల నాథస్వామి దేవాలయంలో పూజలు

ఘనంగా తొలి ఏకాదశి

జనగామ కల్చరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగామలోని బాణాపురం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారి కల్యాణం నిర్వహించగా రోజంతా స్వామి వారి నామస్మరణ కొనసాగింది. ప్రధానార్చకులు కృష్ణమాచార్య సిద్ధాంతి నేతృత్వంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు. గుండ్లగడ్డ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ప్రధానార్చకులు సాంబమూర్తి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సంతోషిమాత దేవాలయంలో ప్రధానార్చకులు పార్నంది శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

● చిలుపూర్(ఆంధ్రజ్యోతి) : తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. హన్మకొండకు చెందిన శ్రీధర్, గుళ్ళపల్లి భవాని-శ్రీనివాస్ దంపతులు తెచ్చిన పుష్పాలు, పత్తితో శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించారు. దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న, ధర్మకర్తలు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు పుల్యాల నారాయణరెడ్డి, గణగోని రమేష్, గోలి రాజశేఖర్, వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న పాల్గొన్నారు.

● చిలుపూర్ గుట్ట బుగులు వేంకన్న ఆలయంలో ఏర్పాటు చేయనున్న బుకింగ్ కౌంటర్ కోసం వరంగల్ పట్టణానికి చెందిన ఆవుల మాధురి-ప్రశాంత్ దంపతులు రూ.60వేల విరాళాన్ని ఈవో లక్ష్మీప్రసన్నకు ఆదివారం అందజేశారు.

● జఫర్‌గడ్(ఆంధ్రజ్యోతి) : తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పురాణాల ప్రకారం తిథుల్లో ఏకాదశి శుభప్రదమైనది. ఏకాదశి మహా విష్ణువుకు ఎంతో ప్రీతి పాత్రమైనదని పురాణాలు చెబుతున్నాయి. మండలంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్(ఆంధ్రజ్యోతి): స్టేషన్ ఘన్‌పూర్ తిరుమల నాథస్వామి దేవాలయంలో, శివునిపల్లి పట్టణ వేంకటేశ్వరాలయంలో ఏకాదశి పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీల సభ్యులు కలకోట రంగాచారి, గన్ను శ్రీనివాస్, సునిత, రామానుజాచారి, సుధాకర్, ఎస్.ఆంజనేయులు, యాద శ్రీనివాస్, తెల్లాకుల రామకృష్ణ, పి.వెంకటేశం, కూరెల్లి కృష్ణమూర్తి, భానుప్రకాష్, మహంకాళి విజయ్‌కుమార్, గోలి శ్రీను, ఎ.శ్రీరాములు, నరేందర్ పాల్గొన్నారు.



కూనూరులో పీరీల ప్రదర్శన



సముద్రాలలో పీరీలతో భక్తులు



పాలకుర్తిలో శూర్పనఖ, లక్ష్మణ వేషధారణ

పల్లెల్లో మొహర్రం సందడి

జఫర్‌గడ్, జూలై 6(ఆంధ్రజ్యోతి): మతసామరస్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహర్రం (పీరీల పండుగ) వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జఫర్‌గడ్, కూనూరు, తిమ్మంపేట, హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, తదితర గ్రామాల్లో పీరీలను ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు పూజలు జరిపారు. చివరి రోజు ఆదివారం నూతన వస్త్రాలతో అందంగా ముస్తాబు చేసిన పీరీలను ఉదయం, సాయంత్రం వేళల్లో డప్పు చప్పుళ్లతో శోభాయాత్ర నిర్వహించి ఆయా వీధుల్లో ఊరేగించారు. ఇళ్ల ముంగిళ్లకు వచ్చిన పీరీలకు కుటుంబ సభ్యులు కానుకలు సమర్పించి, పిల్లా పాపలను సల్లంగా చూడాలంటూ వేడుకున్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పీరీలను ఏర్పాటు చేసిన మసీదుల (పీరీల కొట్టాలు) ఎదుట ఏర్పాటు చేసిన అల్వా (అగ్ని గుండం) చుట్టూ ఆసయ్ దూలా హారతి.. అంటూ భక్తులు చేసిన నృత్యాలు అలరించాయి. ఇప్పగూడెం, సముద్రాల గ్రామాల్లో పీరీల పండుగను కులాలకు అతీతంగా జరుపుకున్నారు. వివిధ వేషధారణలో అలరించారు. ఉదయం గ్రామాల్లోని పురవీధుల్లో పీరీల సందడి నెలకొంది. కార్యక్రమంలో బత్తుల బాలరాజు, వీరగోని నారాయణ, వీరగోని రాజు, వీరగోని అశోక్ గౌడ్, వెంకటేష్, కుమారస్వామి, నరేష్, ఐలయ్య, యాకయ్య, అఖిల్, కిష్టయ్య, సూరయ్య, షరీఫ్, ఖాదర్, యాదగిరి, వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

● పాలకుర్తి(ఆంధ్రజ్యోతి): మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తికి చెందిన బండికొండయ్య శూర్పనఖ వేషధారణ ఆకట్టుకుంది. 50ఏళ్ల నుంచి ఇలా చేస్తున్నట్టు అతడు పేర్కొన్నాడు. కార్యక్రమంలో బండి రాజు, మాషూఖ్, బండి యాకన్న, ఇమామ్ ఉన్నారు.

● బచ్చన్నపేట(ఆంధ్రజ్యోతి): మొహర్రంను మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. హసన్-హుస్సేన్ సవార్లతో పాటు పలు సవార్లను పీర్ల చావిడీ నుంచి తీసుకెళ్లి ఊరేగించారు. అనంతరం మక్కాకు తరలించి ప్రార్థనలు చేశారు. రాత్రి నిమజ్జనానికి తరలించారు. ఆయా గ్రామాల్లో పలువురు విచిత్ర వేషధారణలతో ఆకట్టుకున్నారు.

ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి



జనగామలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

జనగామ రూరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఆదివారం జనగామలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ మాట్లాడుతూ రాజకీయానికి నూతన దశాదిశ నేర్పిన గొప్ప నాయకుడు ముఖర్జీ అని కొనియాడారు. ఆర్టికల్ 370 కొరకు తన ప్రాణ త్యాగం చేసిన మహానేత అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉడుగుల రమేశ్, శివరాజ్ యాదవ్, గుజ్జుల నారాయణ, పెద్దోజు జగదీశ్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

● పాలకుర్తి(ఆంధ్రజ్యోతి) : శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ జయంతిని మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మారం రవికుమార్ మాట్లాడుతూ ముఖర్జీ త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్‌రెడ్డి, పబ్బ సంతోష్, పెనుగొండ సోమేశ్వర్, మహేష్, మచ్చ సునిల్, చేతన్, రవి తదితరులు ఉన్నారు.

● బచ్చన్నపేట (ఆంధ్రజ్యోతి): ముఖర్జీ జయంతిని బచ్చన్నపేటలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు బంగారు మహేశ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో దొంతుల చంద్రమౌళి, బేజాడి సిద్దులు, చక్రపాణి, గణేష్, రాంబాబు, చంద్రం, భాస్కర్, మహేశ్, బాబు పాల్గొన్నారు.

రజకులపై కుల వివక్షను అరికట్టాలి



స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): రజకులపై జరుగుతున్న కుల వివక్షత, సామాజిక దాడులను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఇప్పగూడెంలో జరిగిన రజక వృత్తిదారుల సంఘం మహాసభలో మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది రజకులు వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న రజకులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. దోబీ ఘాట్లను నిర్మించి ఇవ్వడంతో పాటు, 50ఏళ్ల వయస్సు నిండిన వృత్తిదారులకు పింఛన్ అందించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి మద్వారాజు, పోలాస కొండల్, జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, పొన్న రమేష్, పద్మాకర్, కొలిపాక బానుచందర్, మునికుంట్ల రవి, వెంకటయ్య, సాంబయ్య, యాదగిరి, అశోక్, ఉపేందర్, పరశు రాములు, శాతపురం రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం



లింగాలఘణపురం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. ఆదివారం లింగాలఘణపురంలో విలేకరులతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలుగా మారాయన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం ఒరగబెట్టిందని రానున్న స్థానిక ఎన్నికల్లో ఓట్లకు ఏ మొఖంతో వెళ్తారని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధిని సాధించిందన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, చౌదరిపల్లి శేఖర్, గండి యాదగిరి, ఊడ్గుల భాగ్యలక్ష్మి, ఏదునూరి వీరయ్య, ఎడ్ల రాజు, దుంబాల భాస్కర్‌రెడ్డి, బండ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే ఎస్సీల వర్గీకరణ

జఫర్‌గడ్, జూలై 6 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో సాగించిన పోరాటం ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇల్లందుల రాంబాబు అన్నారు. కూనూరులో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు.రాంబాబు మాట్లాడుతూ ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఊరూరా జెండాలను ఆవిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇల్లందుల రాజు, యాటల ఏలియా, కార్మిక సంఘం ప్రతినిధులు సీహెచ్. బాబు, దాట్ల అశోక్, అనిల్, మారయ్య, యాకయ్య పాల్గొన్నారు.

గానుగుపహాడ్ బ్రిడ్జిని నిర్మించాలి



జనగామ రూరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): గానుగుపహాడ్ శివారులోని బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గానుగుపహాడ్ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా చేపట్టారు.బీఆర్ఎస్ యువజన నాయకుడు ఇరుగు సిద్దులు, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు శానబోయిన మహిపాల్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు దడిగె సందీప్ మాట్లాడుతూ జనగామ-హుస్నాబాద్ ప్రధాన రహదారిలోని గానుగుపహడ్ శివారులో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు ఏళ్లు గడుస్తున్నా పూర్తి చేయడం లేదని మండిపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఫోన్‌లో నాయకులతో మాట్లాడారు. బ్రిడ్జి పెండింగ్ నిర్మాణ పనులకు రూ.90లక్షలు మంజూరయ్యాని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో మాట్లాడి పనులను పూర్తి చేస్తానని హామీ ఇవ్వడంతో శాంతించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, వడ్లకొండ మాజీ సర్పంచ్ బొల్లం శారద, మాజీ సర్పంచ్ శానబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సర్వే

జనగామ రూరల్, జూలై 6(ఆంధ్రజ్యోతి): సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే ఆదివారం చేశారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో నాయకులు పర్యటించి ప్రజాసమస్యలను అడిగి తెలుకున్నారు. బోట్ల శ్రావణ్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాన్నారు. 11న మునిసిపల్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్యాణం లింగం, వల్లబోజు కల్యాణ్, కొన్నే బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డు రకానికే మొగ్గు



వీఎస్ఆర్ నగర్ వద్ద నాట్లు వేస్తున్న రైతులు

బచ్చన్నపేట, జూలై 6(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్ వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చెరువుల్లో నీళ్లు లేకపోయినా రైతులు అడపాదడపా కురుస్తున్న వర్షాలకు నాట్లు వేస్తున్నారు. కొద్ది రోజుల్లో భారీ వర్షాలు పడిచెరువులు, కుంటలు నిండితే తప్పా, యాసంగి కంటే తక్కువ విస్తీర్ణంలో ఈ సీజన్‌లో వరి సాగయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. వానాకాలం సీజన్‌లో రైతాంగం దొడ్డురకం సాగువైపే మొగ్గు చూపుతోంది. ప్రభుత్వం సన్నరకం సాగు చేసిన రైతులు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని చెప్పడంతో యాసంగిలో జిల్లా వ్యాప్తంగా కొంతమేర సన్నాల వైపు మొగ్గు చూపారు. తెగుళ్ల ఆశించటం, దిగుబడి తగ్గటం, బోనస్ డబ్బులు ఇప్పటి వరకు జమకాకపోవటంతో రైతులు నిరాశకు గురై దొడ్డురకం వైపే మొగ్గుచూపుతున్నారు. వాస్తవానికి గొడ్డు రకం కంటే సన్నరకాల సాగుకు పెట్టుబడి ఎక్కువగానే అవుతుంది. సన్నాలకు చీడపురుగులు ఎక్కుగా ఆశిస్తాయి. పురుగుల మందు వాడకం కూడా అధికంగానే ఉంటుంది. ఎకరానికి సుమారు రూ. 5 వేలకు పైగానే అధికంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. దిగుబడి విషయంలో ఎకరాకు దొడ్డురకం 25 నుండి 35 క్వింటాళ్లు వస్తే, సన్నాలు 18 నుంచి 25 క్వింటాళ్ల వరకు మాత్రమే వస్తుందని చెబుతున్నారు. ఏలెక్కన చూసిన సన్నాలకు లాభం ఒనగూరుతుందేమి లేదని వాపోతున్నారు.

యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 6,219 మంది రైతులు పండించిన సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 2,40,622 క్వింటాళ్ల ధాన్యంను కొను గోలు చేసినట్టు సివిల్ సప్లయ్ అధికారులు చెబుతు న్నారు. ప్రస్తుత సీజన్‌లో సన్నరకం సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంటు న్నారు.

200 ఎకరాల్లో దొడ్డురకం సాగు : విద్యాకర్‌రెడ్డి, ఏవో బచ్చన్నపేట



వానకాలం సీజన్‌లో రైతులు దొడ్డురకం సాగుపైనే దృష్టి సారించినట్టు తమకు నివేదికలు అందుతున్నాయి. యాసంగి సీజన్‌లో మండల వ్యాప్తంగా 200 ఎకరాల్లో సన్నరకం సాగు చేయగా, ఈ సీజన్‌లో ఇప్పటి వరకు సన్నరకం సాగు చేసినట్టు తమదృష్టికి రాలేదు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన రైతుల వివరాలు ట్రెజరీలకు పంపారు. తొందరలో జమచేసే అవకాశాలున్నాయి.

భగవద్గీత ప్రచారం

లింగాలఘణపురం, జూలై 6 (ఆంధ్రజ్యోతి): కుందారంలో ఆదివారం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత సారాంశాలను ప్రచారం చేశారు. ఆచార్య ఆచార్యప్రబోధానంద యోగీశ్వరస్వామి రచించిన శతాధిక గ్రంథాలను ఇంటింటికి పరిచయం చేయించారు. కమిటీ సభ్యులు దేవేంద్ర రామరాజు లింగస్వామి, భాస్కర్, వాత్సవ్, సాయి రాజు, అశోక్ రాణి, లత, కవిత, లలిత, రాజేశ్వరి, వాసంతి తదితరులు మాట్లాడుతూ తాను వేరు, తనువు వేరు అనుజ్ఞప్తిలో బతుకుతూ పాపకర్మల నుంచి బయటపడాలని బోధించారు. కార్యక్రమంలో భువనగిరి, చేర్యాల, తొర్రూరు, కడప జ్ఞానవేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జనగామ
Jangaon ACO - 9985425870,
Jangaon - 1 SR - 9963609296
St. Ghanpur - SR - 8247285199
ACM - 9985411664